## ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

**కీసర, జూన్ 6:** ఆశవర్కర్ల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్లకు గురువారం ఆశవర్కర్ల యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ మేరకు గురువారం యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సీఎచ్ జయప్రద మాట్లాడుతూ ఆశవర్కర్లకు నికర వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు ఆర్.రాధ పాల్గొన్నారు.

## కాలభైరవ ఆలయంలో పూజలు

పూజలకు హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న ప్రతినిధులు

**ఉప్పల్, జూన్ 6 :** ఉప్పల్ భగాయత్‌లోని కాలభైరవ ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. అమవాస్య సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులువినోద్‌రెడ్డి,శివయ్య,ఉపేందర్, నిరంజన్‌చారి, నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ అందజేత

**ఉప్పల్, జూన్ 6:** ఉప్పల్ డివిజన్ గణేష్‌నగర్‌కు చెందిన రాజ్యలక్ష్మి అనారోగ్యంతో చికిత్స కోసం సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేశారు. సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2.5 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని గురువారం వారి కుటుంబసభ్యులకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, ప్రేమ్ గౌడ్, ప్రణయ్‌యాదవ్ పాల్గొన్నారు.

## మేడ్చల్, ఘట్‌కేసర్‌లో భారీ వర్షం

**మేడ్చల్/ఘట్‌కేసర్,జూన్6:** మేడ్చల్ మున్సిపాలిటీ, మండల పరిధిలోని పలు గ్రామాల్లో,ఘట్‌కేసర్ కొండాపూర్,ఎన్ఎఫ్‌సీ నగర్,ఏదులాబాద్,మర్పల్లిగూడ,బొక్కోనిగూడ,చందుపట్ల గూడ,అన్నోజిగూడ,పోచారం,ఇ స్మాయిల్ ఖాన్‌గూడ,యంనంపేట్,చౌదరిగూడ,కొర్రెముల,ప్రతాపసింగారం, కాచివాని సింగారం,నారపల్లి,జోడిమెట్ల,పోచారం,ప్రాంతాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాలు జలమయయ్యాయి. వరంగల్ రోడ్డు పై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.వర్షం సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

## ఆకట్టుకున్న సుప్రభాతం నాటిక ప్రదర్శన

నాటిక ప్రదర్శనలో ఓ సన్నివేశం

**మల్లాపూర్, జూన్ 6:** రవి ఆండ్‌రవి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ కృష్ణానగర్‌లోని రామాంజనేయ ఆలయం ఆవరణలో గురువారం సుప్రభాతం నాటిక ప్రదర్శన నిర్వహించారు. రక్తకన్నీరు నాగభూషణం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల వెంకట కృష్ణమోహన్ రచన, నటన, దర్శకత్వం వహించిన ఈ నాటిక ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో నటవర్గం కె. మనుప్రియ, రమేష్‌గౌడ్, గోవింద్ సత్యనారాయణ, ఎం.వి.ఎస్ ఫణీందర్, ఎం.వి సాయి పవన్, ఎ. రాఘవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటలకు శుభాకాంక్షలు

**రామంతాపూర్/ఉప్పల్, జూన్ 6:** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ను గురువారం బీజేపీఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. భారీ మెజార్టీతో మల్కాజిరిలో విజయం సాధించడంపై శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్ రావు ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నేతలు ఎంపీ ఈటల నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి

**కీసర, జూన్ 6:** పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్వామి రమానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ తెలిపారు. భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ద్వారా నిర్వహించే దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ కార్యక్రమాలకు అర్హత, ఆసక్తిగల గ్రామీణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్-ఎంఎస్ ఆఫీస్‌కు ఇంటర్మీడియట్, అకౌంట్స్ అసిస్టెంట్‌కు బీ.కాం, కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్‌కు ఇంటర్మీడియట్, ఆటో మొబైల్స్, 2 వీలర్ సర్వీసింగ్‌కు పదో తరగతి, సెల్‌ఫోన్,ఎలక్ట్రానిక్స్ వస్తువుల తయారీకి పదో తరగతి, సోలార్ సిస్టమ్ ఇన్‌స్టలేషన్,సర్వీసుకు పదోతరగతి పాసై ఉండాలని తెలిపారు. అర్హులైన వారు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగి, అర్హతలకు సంబంధించి జిరాక్స్ కాపీలు, 2పాసుపోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్,రేషన్ కార్డులను జత చేసి స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ జలాల్‌పూర్, పోచంపల్లి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాకు ఈనెల 12వ తేదీలోగా పంపించాలని తెలిపారు.

## ఈఎంఈ సెయిలింగ్ పోటీలు ప్రారంభం

**సికింద్రాబాద్, జూన్ 6(నమస్తే తెలంగాణ) :** ద క్రాప్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్(ఈఎంఈ) సెయిలింగ్ క్లబ్ ఆధ్వర్యంలో హుస్సేన్ సాగర్‌లో సెయిలింగ్ పోటీలను గురువారం లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్‌నాయ్ ప్రారంభించారు. సెయిలింగ్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రాప్స్ ఆఫ్ ఈఎంఈ సెయిలింగ్ రెగాట్టా 2024 పోటీల వివరాలను వెల్లడించారు. సెయిలింగ్‌లో నిష్ణాతులైన భద్రత బలగాల సిబ్బంది పాల్గొంటాయన్నారు. దేశంలోని అన్ని భద్రతా బలగాలకు చెందిన సెయిలర్లు పోటీలకు హాజరువుతారని తెలిపారు.

## పేదలకు అన్నదానం

**చర్లపల్లి/రామంతాపూర్,జూన్ 6:** ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం రామంతాపూర్ నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ప్రతి అమవాస్య రోజున అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని సంఘం నాయకులు రమేశ్, నాగేశ్ గుప్తా తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంతారావు ఆర్యవైశ్య ప్రతినిధులు పాల్గొన్నారు.అదేవిధంగా ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తా సాయిబాబా ఆలయం వద్ద జిల్లా వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది నాగరాజుగుప్తా, రెబెల్లి శ్రీనివాస్‌గుప్తా అన్నదానం చేశారు. అనంతరం వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో వృద్ధులకు రూ.1000పింఛన్ అందజేశారు.

కొల్తూర్‌లో జరిగిన బడిబాటలో పాల్గొన్న ఏఎస్ పీడీ రమేశ్, డీఈవో విజయకుమారి

కేశవరంలో యూనిఫాంలను పరిశీలిస్తున్న ఏఎస్ పీడీ రమేశ్, డీఈవో

జవహర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం గోపాల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం

- పలు గ్రామాల్లో బడిబాట షురూ..
- విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలు

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో బడిబాటకు బయలుదేరిన ఉపాధ్యాయులు,సిబ్బంది.

పోచారం మున్సిపాలిటీ అన్నానగర్‌లో ఇంటింటికి తిరిగి బడిబాట ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయురాలు రజిత

**మేడ్చల్ /ఘట్‌కేసర్/ శామీర్‌పేట/జవహర్‌నగర్, జూన్ 6:** బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఏఎస్ పీడీ రమేశ్, జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు. గురువారం శామీర్‌పేట మండలంలోని కొల్తూర్, కేశవరంలో జరిగిన బడిబాటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయంసహాయక సంఘాలకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ప్రభు త్వం యూనిఫాంలను కుట్టే బాధ్యతను అప్పగించిందని కేశవరం యూనిఫాంలను పరిశీలించిన సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో వసంతకుమారి, వైఎస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ హేమలత, గ్రామ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.మేడ్చల్ మండలం, పట్టణంలోని పలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అవగాహన ర్యాలీలను నిర్వహించారు. గురువారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ఇన్‌చార్జి హెచ్ఎం గోపాల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలాజీనగర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల్లో బడిబాటలో భాగంగా అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

## పెండింగ్ పనులు వెంటనే చేపట్టండి

ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ స్వర్ణరాజు

**కాప్రా, జూన్ 6:** కాప్రా డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని ఆ డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులను కోరారు. గురువారం కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ కార్యాలయంలో ఈఈ హరిలాల్, కాప్రాడివిజన్ ఏఈఈ అభిషేక్, హెచ్‌డీ స్పందనతో డివిజన్‌లో ఇప్పటివరకు ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిపనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడేండ్ల లో మంజూరైన వివిధ అభివృద్ధి పనులు, జరుగుతున్న పనుల వివరాలు, మంజూరై ఇంతవరకు చేపట్టని పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో పలు చోట్ల బాక్స్‌డ్రైన్ పనులను చేపట్టాలని, క్లాసిక్ ఎంక్లేవ్ కాలనీలో సీసీరోడ్డు, ఇతర అభివృద్ధిపనులను మంజూరు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి డివిజన్‌కు రూ.కోటి చొప్పున మంజూరు చేసిన నిధులతో డివిజన్‌లో వెంటనే అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయాలని కోరారు. ఈఈ హరిలాల్ మాట్లాడుతూ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపడుతామని, మంజూరుకు కావాల్సిన పనులకు ప్రతిపాదనలను రూపొందించాలని ఏఈఈ అభిషేక్‌ను ఆదేశించారు. ఈ సమీక్షాసమావేశంలో కార్పొరేటర్ స్వర్ణరాజుతో పాటు పవన్‌కుమార్,హెచ్‌డీ స్పందన,డీఈఈ రూప,భవానీనగర్ కాలనీ ప్రతినిధి అంజిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వరదముంపు నివారణకు చర్యలు తీసుకోవాలి



ఈఈ లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి, జూన్ 6:** వరదముంపు నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో వరదముంపు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈఈ లక్ష్మణ్‌కు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన వరదలను పరిగణలోకి తీసుకుని ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పుకికే దాదాపుగా వర్షాలు కురుస్తున్నాయని, డ్రైన్‌ల నుంచి వరద నీరు సాఫీగా పారడం లేదని అన్నారు. మాన్సూన్ ఎమర్జెన్సీ టీంలను సిద్ధం చేయాలని, వాటర్ వర్క్స్, శానిటేషన్ శాఖల అధికారులతో సమన్వయంతో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. టోల్ ఫ్రీ ఫోన్ నంబర్‌ను ప్రజలకు అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శరత్‌యాదవ్, పవన్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసును ఛేదించిన మేడిపల్లి పోలీసులు

పీర్జాదిగూడ, జూన్ 6: అప్పుగా ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వమన్నందుకు ఓ మహిళను ఫోన్ చార్జింగ్ వైర్‌తో మెడకు ఉరి బిగించి హత్య చేసిన ఘటనలో మేడిపల్లి పోలీసులు రియల్ ఎస్టేట్ వ్యాపారిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. బెంగళూరుకు చెందిన సత్యనారాయణ పటేల్ (60) బోడుప్పల్ మల్లికార్జున్ నగర్‌లో ఓ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. స్థానికంగా రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్ చేస్తున్నాడు. అదే కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉషారాణి (60) ఉంటున్నది. ఆమె కూతురు విదేశాల్లో ఉండటంతో ఒంటిరిగా ఉంటున్నది. ఉషారాణి కూడా రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ చేయడంతో సత్యనారాయణతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఉషారాణి వద్ద పటేల్ రూ. 1.50 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. తిరిగి డబ్బులు ఇవ్వమని ఉషారాణి అడిగింది. డబ్బులు ఇవ్వకపోతే పరువు తీస్తానంటూ హెచ్చరించింది. ఓ రోజు డబ్బులు ఇస్తానని నమ్మబలికిన పటేల్.. ఇటీవల ఆమెను ఇంటికి రమ్మన్నాడు. ఇంట్లోకి వెళ్లడంతోనే ఫోన్ చార్జింగ్ వైర్‌తో ఆమె మెడకు ఉరి బిగించి హత్య చేశాడు. ఆ తర్వాత ఇంటి నుంచి పరారయ్యాడు. ఈ నెల ఒకటవ తేదీన పటేల్ ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించి, పోలీసులకు సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సత్యనారాయణ పటేల్‌ను గురువారం ఉప్పల్‌లో అదుపులోకి తీసుకుని విచారించగా.. హత్య చేసినట్టు అంగీకరించాడు. దీంతో అతడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు..

**కీసర, జూన్ 6:** నకిలీ విత్తనాలు, గడువు దాటిన విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా టాస్క్‌ఫోర్స్ ఏడీఏ వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు. కలెక్టర్ గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం కీసరలోని విత్తన,ఎరువు దుకాణాలను జిల్లా టాస్క్‌ఫోర్స్ ఏడీఏ వెంకట్రాంరెడ్డి, టాస్క్‌ఫోర్స్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. విత్తన రిజిస్టర్లు, బిల్లులు, సోర్స్‌ఆఫ్ సర్టిఫికెట్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అమ్మి, బిల్లులు ఇవ్వాలని సూచించారు. విత్తన ప్యాకెట్, బిల్లులను పంట కాలం పూర్తి అయ్యేంతవరకు భద్రపరుచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి పాల్గొన్నారు.

కీసరలోని ధనలక్ష్మీ ఫర్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేసి రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ ఏడీఏ వెంకట్రాంరెడ్డి, సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కీసర, జూన్ 6:** కీసరకు చెందిన కావడి మురళీ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, బెలిదే రమేశ్‌గుప్త మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వెంకటేశ్ ముదిరాజ్ రూ.10 వేలు,బెలిదే రమేశ్‌గుప్త రూ.5వేల ఆర్థికసాయంను అందించారు.

## తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలి

**చర్లపల్లి, జూన్ 6 :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు తాగునీటి సరఫరాలో హెచ్చుతగ్గులతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధి ఎంపెల్లి పద్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడలో ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో తాగునీటి సమస్యలు తీవ్రమవుతున్నాయని, కాలనీల్లో తాగునీటిని ఇష్టారాజ్యంగా సరఫరా చేస్తున్నారన్నారు. తాగునీటి సరఫరాపై అధికారులు దృష్టి సారించి సరఫరాలో హెచ్చుతగ్గులను నివారించడంతో పాటు సమయానుకులంగా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ప్రొఫెసర్ డాక్టర్ కుమార్ స్వామి, చంద్రశేఖర్, అనిలారెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, విజయ, సుజాత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ మెకానిక్ దుకాణం దగ్ధం

**మేడ్చల్,జూన్6:** బైక్ మెకానిక్ దుకాణం దగ్ధమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం...మేడ్చల్ పట్టణంలోని అర్జున్‌చౌహాన్ బైక్ పాయింట్‌లో అగ్ని ప్రమాదం సంభవించి, ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది ఘటనా స్థలానికి వచ్చి, మంటలను ఆర్పివేశారు. అప్పటికే మరమ్మతు కోసం ఇచ్చిన 18 బైక్‌లు దగ్ధమయ్యాయి. అయితే అగ్నిమాపక కేంద్రానికి గల కారణాలు తెలియరాలేదు.

దుకాణంలో చెలరేగుతున్న మంటలు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న అసోసియేసన్ సభ్యులు

**మల్లాపూర్, జూన్ 6 :** డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు తమకు మంజూరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ చైతన్యనగర్ స్లమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు గురువారం వినతి పత్రం ఇచ్చారు. చాలా ఎండ్ల తరబడి ఇక్కడే నివాసముంటున్నామని, ఆ స్థలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టారని దీంతో సుమారు 50 కుటుంబాలు సొంత ఇండ్లు లేక కిరాయి ఇండ్లల్లో ఉంటున్నామని తమకు ఎలాగైనా ఇండ్లు మంజూరు అయ్యే విధంగా శ్రద్ధతీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం

బాధితులతో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్

**మేడ్చల్, జూన్ 6 :** కార్మిక సంక్షేమ నిధి నుంచి మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం లభించింది. మేడ్చల్‌లోని షీలా ఫోమ్ కంపెనీలో పనిచేసే మేడ్చ ల్ పట్టణానికి చెందిన శంకర్, అత్వెల్లికి చెందిన అహ్మద్ బేగం ఇటీవల మృతి చెందారు. కార్మిక సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సాయం కోసం బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ కుటుంబ సభ్యులతో దరఖాస్తు చేయించారు. దీంతో వారి కుటుంబాలు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఆర్థిక సాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కులను గురువారం కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ యాదయ్య అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కార్మిక ఆర్థిక సాయానికి సహకరించిన యూనియన్ గౌరవ అధ్యక్షుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, సలహాదారు నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**మేడ్చల్, జూన్ 6:** ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ హెచ్చరించారు. గురువారం మేడ్చల్ పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలు పాటించని బైక్‌లు, వాహనదారులను ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబరు ప్లేట్లు లేకుండా వాహనాలను రోడ్డుపైకి తీసుకురావద్దని, డ్రైవింగ్ లైసెన్స్‌లు కల్గి ఉండాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు.

## బీసీపీఎల్‌లో పవర్‌హిట్టర్స్ టీమ్ విజయం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: అత్తాపూర్‌లోని స్టైయిట్ డ్రైవ్ వేదికగా జరిగిన బాక్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్(బీసీపీఎల్)లో పవర్‌హిట్టర్స్ టీమ్ విజేతగా నిలిచింది. గురువారం జరిగిన ఫైనల్లో పవర్‌హిట్టర్స్..పూర్‌బాయ్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత పూర్‌బాయ్స్ 7 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 40 పరుగులు చేసింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన పవర్‌హిట్టర్స్ 6.5 ఓవర్లోనే విజయాన్నందుకుంది. సూపర్ బౌలింగ్‌తో ఆకట్టుకున్న శంకర్‌సింగ్ రాజ్‌పుత్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. ముగింపు కార్యక్రమానికి అజయ్‌కుమార్ అగర్వాల్, అమ్రిత్‌కుమార్, అరుణ్‌కుమార్, వేద్‌ప్రకాశ్ హాజరయ్యారు.

## కాంగ్రెస్ నాయకుల కుట్రలు సరికాదు..

**పీర్జాదిగూడ:** పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని ఐదు నెలలుగా కాంగ్రెస్ నాయకులు కుట్రలు, అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మేయర్, అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి చేసే క్రమంలోనే తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందన్నారు. ఈ క్రమంలో అవిశ్వాస ప్రక్రియను ముగించుకొని ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు చేయాలని నాపై నేనే బల నిరూపణకు వెళ్లడం జరిగిందన్నారు. బల నిరూపణకు వెళ్లే సమయంలో నాపై కలెక్టర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్లు నాకు మద్దతుగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అవిశ్వాసం ఎదుర్కోలేకనే, వాయిదా వేయించాలనే కుట్రలో భాగంగా ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ కేసు పై మేడిపల్లి పోలీసులు ప్రాథమిక విచారణ కూడా జరపలేదన్నారు. అవిశ్వాసం ఆపాలని న్యాయస్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారని, అయినా వారికి కోర్టులో భంగపాటు తప్పలేదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, అనంతరెడ్డి, యుగేంధర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, పోచయ్య, బచ్చరాజు, మధుసూదన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**CAUTION NOTICE**

**TO WHOM SO EVER IT MAY CONCERN**

1. It is stated that my clients **Sana Venkateshwarlu,** S/o. Sana Sathaiah, Age: 40yrs, Occ: Business, R/o H.No 27-16/43, L.B. Nagar colony, Near Krupa Complex, Neeredmet, Malkajgiri, Medchal-Malkajgiri Dist.-500056 had Purchased the Property Open Plot bearing No. 121 to an extent of 267 Square Yards (or) 224 Square Meters out of Survey No. 296 & 297 situated at R.K.H Colony of Neredmet Village, Malkajgiri Revenue Mandal vide Reg. Sale deed vide Doc. No 8635/2023 dated on 06th December, 2023 at SRO Malkajgiri from its Erstwhile owner Sri Iyer Ramnath Ramadurai, S/o S. Ramadurai for a sale consideration of Rs 40,59,000/- (Fourty Lakhs Fifty Thousand only). But Some third parties created fictitious documents and filed a false case vide O.S 07 of 2024 on the File of the II Senior civil Judge, At: Malkajgiri and the same is pending. Mean while the same third parties are trying to alienate the Property. Therefore this is a serious warning to not to make any transactions in respect of the above mentioned property or you will be held responsible for the circumstances arising there off.

**Schedule property:** Open Plot bearing No. 121 to an extent of 267 Square Yards (or) 224 Square Meters out of Survey No.296 & 297 situated at R.K.H colony of Neredmet Village, Malkajgiri Revenue Mandal, Boundaries: **East :** Plot No. 122, **West :** Plot No. 120 **North :**25' feet road, **South:** Plot No. 104.

**JAKKULA VAMSHI KRISHNA, B. VAMSHI GOUD,** Advocates, Off. : H.No 10-283/1/9/9,Vasanthap